
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 8 నవంబర్ 2025 పేజీలు : 14





2 లో..

నిండుకుండల నాగార్జునసాగర్ జలాశయం

## ర్యాగింగ్ రూల్స్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే

# వారిపై కఠిన చర్యలు

వైద కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్టు విద్యార్థుల నుండి జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఫిర్యాదు అందలేదు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తల పై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, ఆర్డీవో అశోక్ రెడ్డి లతో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను పరిశీలన



నల్గొండ నవంబర్ 07 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

నల్గొండ ప్రభుత్వ వైద కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్టు విద్యార్థుల నుండి జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఫిర్యాదు అందలేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అయినప్పటికీ ఈ విషయంపై జిల్లా యంత్రాంగం విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. తమ చర్చల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వ కమైన వాతావరణంలోనే మెలిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశా లలో ర్యాగింగ్ జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డిలతో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్య నారాయణ, హెచ్ ఓ డి లు, అధ్యాపక బృందం, విద్యార్థి సంఘాల నాయకులు, మెంటర్లు, విద్యార్థులతో ...మిగతా 2లో




2 లో..

## దేశభక్తి భావనను పెంపొందించేందుకు వందేమాతర జాతీయ గీతం

## దుబ్బ రూప పార్థివదేహానికి నివాళులర్పించిన కంచర్ల రమాదేవి భూపాల్ రెడ్డి

నల్గొండ నవంబర్ 7 (ప్రజా జ్యోతి)

నల్గొండ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దుబ్బా అశోక్ సుందర్ భార్య, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు దుబ్బ రూప బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడంతో.. నల్లగొండ లోని వారి నివాసంలో. భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.. కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యాట జయప్రద రెడ్డి,వనపర్తి జ్యోతి, కొప్పోలు విమలమ్మ, మర్రి రేణుక, కంచర్ల విజయ రెడ్డి,గాలి రాధిక,పెరిక ఝాన్సీ తదితరులు వెంట ఉన్నారు.



## దుబ్బ రూప ఆకస్మిక మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మంత్రి

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ నవంబర్ 7(ప్రజా జ్యోతి)

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ సతీమణి దుబ్బ రూప ఆకస్మిక మరణ వార్త తెలుసుకునీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుబ్బ రూప కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ప్రజా సేవలో అహర్నిశలు కృషి చేశారని ఆయన గుర్తుచేశారు. ఆమె మృతికాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని వ్యాఖ్యానించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



2 లో..

# నిండుకుండల నాగార్జునసాగర్ జలాశయం

**ప్రాజెక్టు 2 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల**

**జలాశయం నీటిమట్టం 590 అడుగులు**

**ఇన్ ఫ్లో 67,674,క్యూసెక్కులు**

**నాగార్జునసాగర్ నంబర్ 7 (ప్రజాజ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా వరద నీరు కొనసాగుతుంది,శుక్రవారం సాయంౖ తానికి,ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ ప్రాజెక్ట్ కు ఇన్ ఫ్లో 67,674,వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు 2 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేరా ఎత్తి 16,200,క్యూసెక్కుల నీటిని విడదాలచేస్తున్నారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,ప్రస్తుతం నీటిమట్టం 590 అడుగులు ఉంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో 312.0450,నీటిమట్టం ఉంది,సాగర్ కుడి కాల్వ ద్వారా 10,000,క ్యాసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 5,367,క్యూసెక్కులు జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 34,307.క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ,ద్వారా 1,800 క్యూసెక్కులు, ప్రాజెక్టు నుంచి పూర్తిస్థాయిలో 67,674,వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుంది,జలాశయం పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉండడంతో ఎగువ నుంచి జలాశయానికి వస్తున్న మొత్తం నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఈ నెలలో అతి భారీ వర్షాలు కురవడంతో జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతుంది, తెలుగు రాష్ట్రలలో ఈనెలలో తుఫాను ఉండడంతో ఈనెల చివరి వరకు వరద నీరు కొనసాగే అవకాశం ఉంది.

# పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్**

**పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ**

**నల్గొండ నవంబర్ 07 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్ బి సి కాలనీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి తరగతి గదులు, విద్యార్థులు ఉండేందుకు డార్మెట్రీ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ తో సహా పూర్తి చేయాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్, కాంట్రాక్టర్ ల ను ఆదేశించారు. ఇందుకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని, అలాగే పనులు నాణ్యతతో ఉండాలని చెప్పారు. ప్రతి నెల పనులను పర్యవేక్షించాలని



రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ను ఆమె ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,కాంట్రాక్టర్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ర్యాగింగ్ రూల్స్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆమె విడివిడిగా చర్చించారు. మీడియాలో వచ్చిన వార్తల దృష్ట్యా నిజంగా వైద్య కళాశాలలో జరిగిన సంఘటనలను వివరించాలని ఆమె విద్యార్థులను అడిగారు. తమను ఎవరు ర్యాగింగ్ చేయ లేదని, స్నేహపూర్వక వాతావరణంలోనే తాము ఉన్నామని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ







సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ర్యాగింగ్ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటున్నదని, ఎవరైతే ర్యాగింగ్ కు పాల్పడతారో వారు చట్టరీత్యా తప్పు చేసిన వారవుతారని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా ప్రతి వైద్య కళాశాలకు మెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడైనా ర్యాగింగ్ కు పాల్పడినా, ర్యాగింగ్ రూల్స్ కు వ్యతిరేకంగా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎలాంటి రికమండేషన్లు పనిచేయవని, విలువైన జీవితాన్ని విద్యార్థులు కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏవైనా సమస్య ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడవద్దని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తారని, ఒక డాక్టర్ గా రాణించేందుకు ఎంతో కష్టపడి నీట్ రాయడంతో పాటు, 5 సంవత్సరాలు ఎంబిబిఎస్ విద్యను అభ్యసించాల్సి ఉంటుందని, సమాజంలో ఒక మంచి డాక్టర్ గా సేవలందించే విషయంపై వైద్య విద్యార్థులు దృష్టి సారించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను బాధపెట్టకుండా వారి గురించి ఆలోచించాలని ఆమె వారికి హితబోధ చేశారు. ర్యాగింగ్ వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ర్యాగింగ్ చేస్తే కళాశాల నుండి బహిష్కరణకు గురి కావడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదవుతాయని, దీనివల్ల జీవితమే నాశనం అయిపోతుందని తెలిపారు. నల్గొండ వైద్య కళాశాలపై వచ్చిన ర్యాగింగ్ అంశం తీవ్రంగా పరిగణించి సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. ఇకపై వైద్య కళాశాలలో ఆకస్మికంగా విద్యార్థుల గదులను తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదే సమయంలో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకు రావాలని, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ లేదా నల్గొండ ఆర్డిఓ కు తెలియజేయాలని సూచిస్తూ వారి ఫోన్ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక ఆర్డిఓ అశోక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, అధ్యాపక బృందం ఉన్నారు.

# దేశభక్తి భావనను పెంపొందించేందుకు వందేమాతర జాతీయ గీతం



**వందేమాతర గీతానికి మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశం**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్గొండ నవంబర్ 07 (ప్రజా జ్యోతి ప్రతినిధి): పౌరులలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతర జాతీయ గీతం సామూహికాలాపన కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో కలెక్టర్ కార్యాలయ సిబ్బందితోపాటు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వందేమాతరం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వందేమాతర జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ రోజు చారిత్రక దినమని , బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరి మనసులలో నిలిచిపోతుందని అన్నారు. వందేమాతర గీతానికి మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశమని అన్నారు. వందేమాతర జాతీయగీతం కలెక్టర్ కార్యాలయం తో పాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, విద్యా సంస్థల్లో పాడడం జరిగిందని తెలిపారు. జాతి, మత, కుల, ప్రాంతీయ భావన లేకుండా, దేశానికి మంచి గుర్తింపు వచ్చేలా వందేమాతర జాతీయ గీతం సామూహిక ఆలాపన ఉపయోగపడుతుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అసిస్టెంట్ కుక్ నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

నాంపల్లి, నవంబర్,07(ప్రజా జ్యోతి):

మండలంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ నియామకానికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి కే. మల్లికార్జునరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక అసిస్టెంట్ కుక్ భర్తకి ఈ నెల 8 నుంచి 10 వరకు దరఖాస్తులను కేజీబీవీ లో స్వీకరించనునట్లు తెలిపారు. అభ్యర్థులు ఏడవ తరగతి ఉత్తీర్ణత పొంది, 40 ఏళ్ల లోపు వయసు కలిగిన మహిళ అభ్యర్థులు వంటలో అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి, అర్హత గల మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించాలి

మండల ప్రత్యేక అధికారి జయ శ్రీ ఆదేశం

సంస్థాన్ నారాయణపురం,

నవంబర్ 07, (ప్రజాజ్యోతి) : నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర ఇండ్ల వద్ద ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సంస్థాన్ నారాయణపురం మండల ప్రత్యేక అధికారి జయ శ్రీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం సర్వేలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ ఇంకుడు గుంతల వలన భూగర్భ జలాలు పెరుగుతాయి అన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకొని మళ్లీ వాడుకోవచ్చునని సూచించారు. వర్షపు నీరంతా వృధాగా వెళ్ళిపోతుందన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆమె వెంట ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఆర్ ఐ కట్ట పాండు తదితరులు పాల్గొన్నారు.



# గీతా కార్మికుల ఎక్స్గ్రేషియా విడుదల చేయాలి

## గీతా కార్మికులకు రక్షణ కిట్లు అందించాలి

## పలు డిమాండ్లతో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

సంస్థాన్ నారాయణపురం,



నవంబర్ 07, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికులకు ఇవ్వవలసిన ఎక్స్గ్రేషియో 13 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని గీతా పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం గీతా పనివారల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పందుల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రమాదంలో మరణించిన గీతా కార్మికుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాటి చెట్లు ఎక్కడానికి అవసరమైన రక్షణ కిట్లను ప్రతి ఒక్కరికి అందించాలన్నారు. ప్రతి గ్రామానికి తాటి వనాలను పెంచుకోవడానికి స్థలం కేటాయించాలని కోరారు. వీటితోపాటు గీత కార్మికుల కోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి ఆదుకోవాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో తండా యాదయ్య, సుర్వి నరసింహ, వీరమల్ల యాదయ్య, బత్తిని మల్లేష్, నీళ్ల గాలయ్య, సుర్వి నరసింహ, ముత్యాలు, బొంగు బిక్షం, నీళ్ల అంజయ్య, పట్నం గాలయ్య, బద్దం జంగయ్య, బద్దం బాలరాజు పాల్గొన్నారు.

# మద్యంకు డబ్బు ఇవ్వలేదని భార్యని హత్య చేసిన భర్త



మోతె నవంబర్ 7(ప్రజాజ్యోతి):

మందు కోసం డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో భర్త భార్యను కర్రతో హత్య చేసిన సంఘటన శుక్రవారం ఉదయం మోతే మండలంలోని విబలాపురం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విబలాపురానికి చెందిన బండెల్లి అనే వ్యక్తి తరచూ మద్యం సేవిస్తూ ఇంట్లో గొడవలు సృష్టించే వాడని శుక్రవారం ఉదయం కూడా మద్యం కోసం డబ్బులు అడగగా, భార్య కరీంబి (45) నిరాకరించింది. దీంతో ఆగ్రహానికి గురైన బండెల్లి ఇంట్లో ఉన్న కర్రతో ఆమెపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన కరీంబిని గ్రామస్తులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, మోతే ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ..

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం.

నాగారం నవంబర్ 07 ప్రజా జ్యోతి.



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిది అని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు%డ% నాగారం గ్రామస్తుడు జాజుల వీరయ్య అని అన్నారు. శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాల మరియు సినిమాటోగ్రాఫీ మంత్రి వర్యులు తెలంగాణ వెంకన్న అలియాస్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి సహకారం తో నాగారం మండల డి. కొత్తపల్లి గ్రామానికి చెందిన యలమ కంటి వెంకటేష్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 40000 సిఎమ్ఆర్ఎఫ్ చెక్కును అందజేసి మాట్లాడుతూ నిరుపేదలు, అత్యవసర వైద్యం కొరకు ఇబ్బంది పడే వారికి అన్ని సమయాల్లో ఆపద కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ మల్లయ్య , కన్నెబోయిన అంజయ్య ,కొండం వెంకటేశ్వర్లు , పడిశాల నగేష్ వెంకన్న ,దందోలు ప్రవీణ్ , దందోలు మహేష్ , పడిశాల రవి , యలమకంటి హన్మంత్ పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

చౌటుప్పల్, నవంబర్ 7 ( ప్రజా జ్యోతి ) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సోమాజిగూడ డివిజన్ ఎన్నికల ఇన్చార్జీలు పోత్నాక్ ప్రమోద్ కుమార్, తిరుపతి రవీందర్ లు తెలిపారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సోమాజిగూడ, ఎల్లారెడ్డిగూడెం బూతులలో చౌటుప్పల్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలలో ప్రధానమైన నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుండడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గెలుపు ఖాయమని, మెజారిటీ కోసమే ప్రచారం నిర్వహిస్తున్నట్లుగా ప్రమోద్ కుమార్, రవీందర్ లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వారి వెంట డిసిసి కార్యదర్శి పల్లెం సత్యం, షేక్ జానీ బాబు, ఆవుల యేసు, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమర్జెన్సీ కాల్ బాక్స్ పై అవగాహన కార్యక్రమం.....

**మోతె నవంబర్ 7( ప్రజా జ్యోతి):**

హైవే ప్రయాణికుల భద్రతను పెంపొందించే లక్ష్యంతో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట- ఖమ్మం హైవే రోడ్లపై ఎమర్జెన్సీ కాల్ బాక్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో ప్రాజెక్టు మేనేజర్ బాలసుబ్రమణ్యం సర్ ఇన్సిడెంట్ మేనేజర్ కొండలరావు సర్ , హైవే పట్రోల్ సిబ్బంది, వాహన డ్రైవర్ల స్థానిక ప్రజలు అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.....హైవేలలో జరిగే ప్రమాదాలు లేదా వాహనాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు సమీపంలోని ఎమర్జెన్సీ కాల్ బాక్స్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు. ప్రతి రెండు కిలోమీటర్ల దూరంలో ఒక ఎమర్జెన్సీ కాల్ బాక్స్ ఏర్పాటు చేయబడిందని, ఆ



కాల్ బాక్స్ ద్వారా సహాయ కేంద్రం కి నేరుగా సమాచారం చేరుతుందని వివరించారు.

# మండల వ్యాప్తంగా 150వ జాతీయ గీతాలాపన



**పాలకవీడు, నవంబర్ 7(ప్రజా జ్యోతి):**

జాతీయ గీతం వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల వ్యాప్తంగా సగర్వంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ పాలకీడు లో ఎంఈఓ ఇంజమూరి కాటయ్య తోటి ఉపాధ్యాయులతో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ కమలాకర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గీత. రక్షకబట నిలయంలో ఎస్సై రువ్వ కోటేష్ . పాలకీడు ఎంపీపీ ఎస్ స్కూల్ లో బాబు. ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత అధికారులు ఘనంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై ఆకస్మిక దాడులు

**దుకాణాల నుండి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం**

**రూ.12,000 జరిమానా**

**నల్గొండ మున్సిపల్ కమిషనర్**

**నల్గొండ నవంబర్ 7 (ప్రజా జ్యోతి)**

నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించబడిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కొంతమంది వ్యాపారులు మరియు దుకాణదారులు నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్నారని అందిన సమాచారం మేరకు మున్సిపల్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అనేక దుకాణాల నుండి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.12,000 జరిమానా విధించబడింది.



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పౌరులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు. పునర్వినియోగపరచగల వస్తువులను ఉపయోగించడం ద్వారా శుభ్రమైన, పచ్చని నల్గొండ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సానిటరీ సూపర్ వైజర్ గడ్డం శ్రీనివాస్, ట్రేడ్ లైసెన్స్ టీంలు మరియు జవాన్లు పాల్గొనడం జరిగింది.

# వందేమాతరం గీతా లాపనతో దేశభక్తి చాటిన ప్రజలు.

యాదగిరిగుట్ట, నవంబర్ 07( ప్రజా జ్యోతి):జాతీయ గేయం వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ ఆదేశముల మేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు కొండపైన దేవస్థాన ప్రధాన కార్యాలయం వద్ద సామూహిక వందేమాతర గీతాలాపన చేశారు. భక్తులు అధికారులు పాల్గొని దేశభక్తిని చాటారు.

కార్యక్రమములో దేవస్థాన అధికారులు, అర్చకులు,పురోహితులు, ఎస్ పి ఎఫ్ భద్రతా సిబ్బంది, సంస్కృత పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# యాదాద్రి కొండపై దుకాణముల పరిశీలన ఆలయ ఈవో ఎస్ వెంకట్రావ్

**యాదగిరిగుట్ట నవంబర్ 07 (ప్రజా జ్యోతి):**

యాదగిరిగుట్ట టెంపుల్ ఎస్ వెంకట్రావ్ శుక్రవారం దేవస్థానం కొండపై పర్యటించారు. దేవస్థాన అన్ని విభాగములు, ఆలయము, ఆలయ పరిసర ప్రాంతములు మాడవీదులు, శివాలయము ,శివాలయ మెట్ల మార్గం, కొండపైన పుష్కరిణి, ప్రసాద విక్రయము, సేల్స్ కౌంటర్ తదితర విభాగాలను స్వయంగా పరిశీలించారు.ధర్మ దర్శనము క్యూ లైన్ లను అక్కడ సదుపాయములు పరిశీలించారు.



భక్తులతో భక్తులతో స్వయంగా మాట్లాడుతూ దర్శన సమయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సదుపాయముల పై ఆరా తీశారు. క్యూ లైన్ మూమెంట్ కు సంబందించి ఇంజనీరింగ్ అధికారులకు, ఎస్ పి ఎఫ్ భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు.భక్తులకు నిరంతరణ ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి భక్తునికి ఉచిత ప్రసాదము అంతరాయం లేకుండా అందేలా చూడాలని ఆలయ అధికారులను అదేశించారు. పులిహోర నాణ్యతను మరింత పెంచి నాణ్యమైన నిరంతర ప్రసాదము అందించుటకు ఆలయ అధికారులను ఆదేశించారు. కార్తీక మాసము సందర్భముగా భక్తుల రద్దీని పరిశీలించారు. రాబోవు రెండు సోమవారములు, మాస శివ రాత్రి, ఏకాదశి రోజులలో శివాలయము నందు కూడా ఉచిత ప్రసాదము ఏర్పాటు చేయుటకు ఆదేశించారు. పుష్కరిణి పరిశీలించడం జరిగినది పుష్కరిణి స్థాన సంకల్పం కు సంబంధించి సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేయుటకు సూచించడం జరిగినది. పుష్కరిణి ప్రదేశం వద్దభక్తులకుఅందుబాటులోఉండేవిధముగా ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయుటకు సూచించడం జరిగినది.



## ప్రసాదము కౌంటర్స్ పరిశీలన

లడ్డు ప్రసాదం తయారీ, కౌంటర్స్ పరిశీలించి, భక్తులకు సరిపడా లడ్డు, పులిహోర ప్రసాదం సక్రమంగా సరఫరా చేయాలన్నారు. భక్తుల రద్దీ కనుగుణంగా ముందస్తుగానే ప్రసాదాలు తయారు చేయించి అంతరాయము లేకుండా సరఫరా చేయుటకు సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొండపైన ఉన్న కొబ్బరికాయల దుకాణాలను, కార్తీకదీపం స్టాల్స్ పరిశీలించి, ధరలను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా నిర్ణీత రుసుముకే టెంకాయలు, వస్తువులు విక్రయించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలను బేఖాతరు చేస్తే టెండర్ రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్తీకదీపం స్టాల్స్ నిర్వాహకులు ఏర్పాటుచేసిన భద్రతా ప్రమాణాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈవో వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.దయాకర్ రెడ్డి, ఇన్చార్జి డిఈఓ జె కృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారి పి నవీన్ కుమార్, మహేష్ ,శంకర్ నాయక్, ఎస్పీఎఫ్ ఆర్ఐ శేషగిరి రావు ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నాంపల్లి,నవంబర్,07(ప్రజా జ్యోతి):

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ఆధ్వర్యంలో 22 మంది లబ్ధిదారులకు రూ. 7 లక్షల 95వేల 500 అందజేశారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి టౌన్ ప్రెసిడెంట్ పానగంటి వెంకటయ్య గౌడ్, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, దోటి పరమేష్, సోషల్ మీడియా కన్వీనర్ చత్రపతి (యాదయ్య), గాదెపాక నాగరాజు, కోరే శివ, అన్నేపాక కిరణ్, జంపాల సైదులు, బేగరీ గిరి మహిళా నాయకురాలు బిరుడోజు యాదమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి పట్టుబడిన శ్రీను కురెండు రోజుల శిక్ష విధించిన నిడనూరు కోర్ట్

నాగార్జునసాగర్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిమేడబోయిన శ్రీను అనే వ్యక్తికి శుక్రవారం నిడమనూరు కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు,ఆయన తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 30 న తెలంగాణ సరిహద్దు ప్రాంతం కొత్త వంతెన చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనం నడుపుతుఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా నాగులారం మండలం సుబ్బారెడ్డి పాలెం గ్రామానికి చెందిన మేడబోయిన శ్రీను (45)ను అదుపులోకి తీసుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించగా 550 %ఎస్త్ర% రావడంతో శ్రీను ను అదుపులోకి తీసుకోవడం జరిగింది,శుక్రవారం నిడమనూరు కోర్టులో,ప్రవేశపెట్టగా,కోర్టు మెజిస్ట్రేట్ స్వప్న,రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని స్థానిక ఎస్ఐ తెలిపారు,

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ

చౌటుప్పల్, నవంబర్ 7 ( ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ మండలంలోని జై కేసారం హాసన్ గూడెం గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలకు చెందిన సుమారు 250 మంది విద్యార్థులకు శుక్రవారం స్థానిక దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ సికీలంమెట్ల జయంత్ కుమార్, డాక్టర్ శివ ల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దశరథ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, శోభ, వెంకటేశ్వర్లు, బి గోపి, జి వెంకటేశ్వర్లు, సాయికృష్ణ పాల్గొన్నారు.




# విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలి.... స్కూల్ చైర్మన్ గేల్లీ రవి

## జిల్లాస్థాయి ఖో ఖో పోటీలకు సంగీత ఎంపిక



హుజూర్ నగర్ నవంబర్ 07 (ప్రజా జ్యోతి)

విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని పాఠశాల చైర్మన్ గెల్లి రవి కోరారు. ఇటీవల సూర్యపేట జిల్లా స్థాయి ఖో ఖో అండర్ 14 గర్ల్స్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో పట్టణానికి చెందిన దుర్గ భవాని పాఠశాల విద్యార్థిని సంగీత ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. శుక్రవారం పాఠశాల చైర్మన్ గేల్లీ రవి విద్యార్థిని అభినందించి మాట్లాడారు రాష్ట్రస్థాయిలో నేషనల్ స్థాయిలో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె వి ప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ పానుగోతు రవి పాఠశాల ఇంచార్జ్ సరిత వ్యాయామ ఉపాధ్యాయుడు నాగు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాకేష్ శ్రీను రాకేష్ భాష కవిత నాగేశ్వరి సౌజన్య కరిష్మా విజయ విజయలక్ష్మి అనురాధ కరుణశ్రీ కుమారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా జోనల్ క్రీడలు

## ఉల్లాసంగా..ఉత్సాహంగా రెండో రోజుకు చేరిన క్రీడలు

## వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరుస్తున్న జట్లు



తుంగతుర్తి, నవంబర్ 7,(ప్రజా జ్యోతి):

తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో నిర్వహిస్తున్న 11 వ జోనల్ స్థాయి



బాలికల క్రీడా పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి.5 వ జోన్ పరిధిలోని 9 పాఠశాలలకు చెందిన 765 మంది క్రీడాకారులు స్పోర్ట్స్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటా పోటీగా తలపడుతున్నారు. రెండవ రోజు శుక్రవారం నిర్వహించిన క్రీడా పోటీల్లో పలువురు క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. అండర్– 14 విభాగం చెస్ సింగిల్ బి. శరణ్య (ఆలేరు), అండర్ 17 విభాగంలో కె. కుశాలి (జాజిరెడ్డిగూడెం)బీ అండర్ 19 విభాగంలో కె అర్చన (ఆలేరు)బీ క్యారం డబుల్ అండర్ 14 విభాగంలో అక్షయ (అడ్డగూడూరు)బీ అండర్ 17 విభాగంలో దీక్షిత (నర్మెట్ట)బీ అండర్ 19 విభాగంలో సి హెచ్ స్పందన (జాజిరెడ్డిగూడెం)బీ అథ్లెటిక్స్ అండర్ 14 విభాగంలో 400 మీటర్స్ కె రమ్య (తుంగతుర్తి)బీ అండర్ 17 విభాగంలో తేజశ్రీ (ఆలేరు)బీ అండర్ 19 విభాగంలో గ్రీష్మ (ఆలేరు)బీ600 మీటర్స్ అండర్ 14 విభాగంలో నాగ పూజిత (పాలకుర్తి)బీ1500 మీటర్స్ విభాగంలో అండర్ 17 తేజశ్రీ (ఆలేరు)బీ అండర్ 19 విభాగంలో దివ్య (ఆలేరు)బీ3000,5000 మీటర్స్ పరుగు పందెంలో విభాగంలో అండర్ 17 హాసిని (పాలకుర్తి)బీ అండర్ 19 విభాగంలో వైశాలి (వలిగొండ)బీ షాట్ పుట్ విభాగంలో అండర్ 14 కళ్యాణి (అడ్డగూడూరు) అండర్ 17 విభాగంలో త్రివేణి (ఆలేరు)బీ అండర్ 19 విభాగంలో జయశ్రీ (వలిగొండ)బీ డిస్కస్ త్రో అండర్ 14 విభాగంలో నాగ పుష్ప (పాలకుర్తి)బీ అండర్ 17 విభాగంలో త్రివేణి (ఆలేరు)బీ అండర్ 19 లక్ష్మీ ప్రసన్న (జాఫర్గడ్)బీ బాల్ బ్యాట్మెంటన్ అండర్ 17,19 విభాగంలో వలిగొండ విద్యార్థినిలు మొదటి స్థానంలో నిలువగా కబడ్డీ అండర్ 14 మొదటి స్థానంలో పాలకుర్తిబీ రెండవ స్థానంలో వలిగొండబీ అండర్ 17 మొదటి స్థానంలో జాజిరెడ్డిగూడెంబీ రెండవ స్థానంలో తుంగతుర్తి నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే.సంధ్యారాణి, జోనల్ స్పోర్ట్స్ ఓవరాల్ ఇన్చార్జి పిడి జ్యోతిర్మయి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రిన్సిపాల్ లు,పీడీ లు,పీఈటీ లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రజల్లో చైతన్యం నింపిన గేయం వందేమాతరం






హాలియా,నవంబర్7(ప్రజా జ్యోతి)

దేశ స్వాతంత్రోద్యమ సమయంలో వందేమాతర గేయం దేశ ప్రజలను ఏకం చేసిందని ఉద్యమకారుల్లో ఉత్తేజం నింపిందని హాలియా న్యూ కిడ్స్ పాఠశాల డైరెక్టర్ మనాది రవీందర్ అన్నారు. జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన విజ్ఞప్తి మేరకు శుక్రవారం హాలియా పట్టణంలోని న్యూ కిడ్స్ పాఠశాలలో ఉదయం 10 గంటలకు విద్యార్థులు జాతీయ జెండా చేత భూని వందేమాతర గేయాన్ని ప్రత్యేకంగా ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయం మన దేశ సంస్కృతి చారిత్రక గుర్తింపుకు ప్రతీక అన్నారు. ఇది ప్రతి భారతీయుడు హృదయంలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉందని తెలిపారు. దేశ స్వతంత్ర పోరాటంలో ప్రతిఘటన ఐక్యత ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచిందన్నారు 1875 నవంబర్ 7న వందేమాతర గేయాన్ని బకించంద్ర చటర్జీ రచించడం జరిగిందని తెలిపారు 195 బెంగాల్ విభజన సందర్భంగా ఈ వందేమాతరం గేయం దేశవ్యాప్తం కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనాది శ్రీలత,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నృత్యం లో అలరించిన శ్రీపాద సిరివెన్నెలకు రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ అవార్డు



మిర్యాలగూడ, నవంబర్ 07,( ప్రజాజ్యోతి )



మిర్యాలగూడ పట్టణానికి చెందిన నృత్య కళాకారిణి చిన్నారి శ్రీపాద సిరివెన్నెల రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ అవార్డు ను కైవసం చేసుకుంది. ఇటీవల హైదరాబాదులో టి జి ఐ ఆర్ డి రాజేంద్రనగర్ లో జరిగిన సాంస్కృతిక కళా ఉత్సవ్ పోటీలలో జిల్లా నుంచి పాల్గొని అవార్డు కైవసం చేసుకుంది. శ్రీపాద సిరివెన్నెల మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ పి ఆర్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నది. చదువుతోపాటు గురువు కలకొండ రాము వద్ద నాట్య శిక్షణ తీసుకొని మంచి ప్రావీణ్యం సంపాదించింది. జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాకు ప్రాతినిధ్యం వహించింది. రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ అవార్డు అందుకున్న సిరివెన్నెలను గురువు కలకొండ రాము, ఏఎంఓ రామచంద్రయ్యలు, స్కూల్ అధ్యాపకులు, పుర ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. ముందు ముందు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# దేశభక్తి, జాతీయ గౌరవానికి ప్రతీక వందేమాతర జాతీయ గీతం : ఎస్సై అనిల్ కుమార్



రాజాపేట, నవంబర్ 7, (ప్రజా జ్యోతి) దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవానికి ప్రత్యేకగా వందేమాతర జాతీయ గీతం నిలిచిందని రాజపేట ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో "వందే మాతరం" జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజపేట ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడారు. "వందే మాతరం" గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, దేశాభిమానానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశం, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రాజంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, జర్నలిస్టులు యువకులు వివిధ పార్టీల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో జాతీయ గీతం ఆలపించారు. నమిల ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నమిల భారత్ కుమార్ గౌడ్ 150 ఏళ్ల జాతీయ గీత ప్రాశస్త్యాన్ని వివరించారు.

# ఫుడ్ ఫెస్టివల్ పరిశీలిస్తున్న గుంటి మధుసూదన్ రెడ్డి.

సెయింట్ జెకారియా స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్

రాజాపేట, నవంబర్ 7, (ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని జాల సెయింట్ జకారియా హైస్కూల్ శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాలలో వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు సూచించారు. విద్యార్థుల్లో లీడర్ షిప్ క్వాలిటీస్ పెంపొందించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. వంట చేయడం అందరూ నేర్చుకోవాలన్నారు. నేడు స్విగ్గిలు ,జొమాటోలపై ఆధారపడుతూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. అందరికీ వంట వస్తే ఇంటి దగ్గరే ఆరోగ్యకరమైన వంటని చేసుకోవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించి వంటలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ మన్నె వినయ్ కుమార్ మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, పి టి ఏ అధ్యక్షులు ఉమేష్ చారి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు భగత్ సింగ్, యాకూబ్, నాగేందర్ రెడ్డి, నాగేశ్వర్, అశోక్, శ్రీనివాసు లు, కృష్ణబాయి, కళ్యాణి, శైలజ, పల్లవి, సౌజన్య, రమ్య, శిరీష తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




# అల్పాహారం ప్రారంభించిన ఉపేందర్ గురుస్వామి

## అయ్యప్ప స్వాములకు 41 రోజులపాటు అల్పాహారం

రాజాపేట, నవంబర్ 7, (ప్రజా జ్యోతి) రాజాపేట మండల కేంద్రాన్ని చెందిన పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, ఎస్. వి. బిల్డర్స్ డెవలపర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు అయ్యప్ప మాల ధారణ భక్తులకు 41 రోజులపాటు అల్పాహారం నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. భార్గవ గురుస్వామి ఆశీస్సులతో పుల్లూరు ఉపేందర్ గురుస్వామి సైదాబాద్ చంపాపేట్ లోని ఎస్పీ ప్లీసెంట్ అపార్ట్మెంట్లో కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# శరణు ఘోష పాడేనోట.. వందేమాతర గీతం





## దైవభక్తి తోపాటు దేశభక్తి చాటిన స్వాములు

మిర్యాలగూడ, నవంబర్ 07,( ప్రజాజ్యోతి ):

దివ్య భక్తితో పాటు దేశభక్తిని చాటారు మాలాధారణ స్వాములు. శుక్రవారం పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాల ధారణ స్వాముల సుమారు 3000 మంది వందేమాతరం గీతాలాపన చేశారు. బంకిం చంద్ర చటర్జీ రాసిన వందేమాతర గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచన మేరకు గురుస్వాములు దేశిడి శేఖర్ రెడ్డి, నాయుడు, నాగరాజు ల ఆధ్వర్యంలో వందేమాతర గీతాలాపన చేసి దేశభక్తి చాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, సామాజికవేత్త గుడిపాటి నవీన్, 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, బి ఎల్ ఆర్ బ్రదర్ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సౌకర్యాలు లేక ప్రజలు విలవిల

### రోగులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని అధికారులు

### వ్యవసాయ కార్మికసంఘంజిల్లా అధ్యక్షులుములకలపల్లి రాములు

మునగాల అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):%-

%మునగాల మండలంలోని మునగాల రేపాల వున్నా




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన వసతులు లేక రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు శుక్రవారం స్థానిక మునగాల రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు ఈ సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయని వారు తెలిపారు రేపాల మునగాల మండల కేంద్రంలో ఉండేటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన వసతులు లేవని వారన్నారు రోగులకు మంచినీరు కూర్చోటానికి కుర్చీలు సరైన మందులు లేక ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్లు మండల కేంద్రంలో నిర్మించిన నూతన భవనం నిర్మించుకున్నప్పటికీ అట్టి భవనంలో సరైన వసతులు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు మునగాల హాస్పిటల్లో 10 పోస్టులు ఖాళీ ఉన్నప్పటికీ అవి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కరే డాక్టర్ ఉండటం వల్ల రోగులకు సరైన వైద్యం అందట్లేదని అన్నారు ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ వైద్యం మరింత ఖరీదైనదని వారు అన్నారు రోగులకు రక్త పరీక్ష చేసేందుకు సరైన పరికరాలు లేక సూర్యాపేటకు తరలిస్తున్నారని వారు అన్నారు జాతీయ రహదారిపై ఉన్న ఈ హాస్పిటల్లో గతంలో పోస్టుమార్టం సెంటర్ ఉన్నప్పటికీ ఆ సెంటర్ను తొలగించడం సరైన కాదని వారన్నారు వెంటనే పోస్టుమార్టం కేంద్రాలను పునర్దించాలని డిమాండ్ చేశారు,ఈ సర్వే కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, అరె రామకృష్ణారెడ్డి, మండల నాయకులు కిన్నెర వెంకన్న,గడ్డ వెంకన్న,లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన విత్తనాలు వాడి అధిక దిగుబడులు పొందాలి

### శాస్త్రవేత్త డాక్టర్ ఏ. రామకృష్ణబాబు

మునగాల అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):%-

%ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం మరియు వ్యవసాయ శాఖ చేపట్టి నటువంటి ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమంలో భాగంగా బరాకత్ గూడెం గూడెం , మాధవరం మరియు గణపవరం గ్రామాలలో వరి కే ఎన్ ఎం 1638 అనే రకం పండించిన రైతులు రసబోతు వీరారెడ్డి , శాఖమూడి అరవింద్ మరియు చందా రాధాకృష్ణ పొలాలలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయశంకర్ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఏ. రామకృష్ణబాబు మరియు మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు పాల్గొని ఈ రకం యొక్క లక్షణాలను గురించి రైతులకు వివరించారు. కే ఎన్ ఎం 1638 అనే రకం అగ్గి తెగులు, ఉల్లికోడు తట్టుకొని తక్కువకాల పరిమితి గల అనగా 125 రోజులకే పంట చేతికి వచ్చే, సన్నగింజ రకము. దీని



యొక్క అన్నం క్వాలిటీ కూడా సాంబ మసూరి లాగా ఉంటుంది. దీనికి కంకికి గింజలు దాదాపు 250 నుంచి 300 వరకు గమనించడం జరిగింది. అలాగే కాండం తొలిచే పురుగు ఉధృతి కూడా పెద్దగా లేనందు వల్ల మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంది. దాదాపు 75 కిలోల బస్తాలు 38 నుంచి 40 బస్తాల వరకు రావచ్చు అని అంచనా వేయడం జరిగింది. కాబట్టి రైతు సోదరులు జయశంకర్ విద్యాలయం వారి వరి రకాలు ప్రైవేట్ కంపెనీలకు ఏమాత్రం తీసిపోకుండా తెగుళ్లను మరియు పురుగులను తట్టుకొని నాణ్యమైన గింజలతో మంచి దిగుబడును ఇచ్చే రకాలు అందుబాటులో ఉన్నాయి. కాబట్టి రైతులు ఈ రకాన్ని ఇప్పుడు పండించిన రైతుల దగ్గర నుంచి విత్తనం సేకరించి వారు కూడా రాబోయే యాసంగి మరియు వచ్చే సంవత్సరం వాన కాలంలో కూడా ఈ రకాలను పండించుకుంటే వారి విత్తనాలను వారే తయారు చేసుకుని వాడుకోవడానికి అనువుగా ఉంటుందని రైతులకు సూచించారు.

# నాంపల్లిలో చెకుముకి సైన్స్ సంబరాలు- 2025

నాంపల్లి, నవంబర్, 07 (ప్రజా జ్యోతి):

మండలంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం 8,9 మరియు 10వ తరగతుల విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు- 2025 నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి కే మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి, సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి చెకుముకి సైన్స్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలను సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడం జరుగుతుందన్నారు. అనంతరం ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం ద్వారా మూఢనమ్మకాలను అంధ విశ్వాసాలను నిర్మూలించడం జరుగుతుందన్నారు. శాస్త్రీయ ఆలోచనలు, సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి సంబరాలను రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. మండల స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ సామల వెంకటేశం, ఇంచార్జి రామేశ్వరీ, రవీందర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,లింగస్వామి, రాజ్ కుమార్ ,శివ,వంశీ, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతరం ఆలపిస్తున్న విద్యార్థులు.

నడిగూడెం, నవంబర్ 7, ప్రజా జ్యోతి

వందేమాతరం గీతానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నడిగూడెంలో బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మెగా పశువైద్య శిబిరంలో గాలికుంటు టీకాలు, నివారణ మందులు పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి)**

మండలంలోని జూలూరు, కప్రాయపల్లి మరియు పెద్దగూడెం గ్రామాలలో పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరాన్ని




నిర్వహించడం జరిగింది. ఈ మూడు గ్రామాల పరిధిలో మొత్తం 700 పశువులకు గాలికుంటు టీకాలు, 150 పశువులకు పశు వైద్య చికిత్సను మరియు 800 జీవాలకు నట్టల నివారణ మందును అందించడం జరిగింది. అలాగే యూనివర్సిటీ




అధ్యాపకులు రైతులకు పశుపోషణ మీద అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్య మరియు పశు స%శీ%వర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి, ఐఏఎస్ పివిఎన్ఆర్ వెటర్నరీ యూనివర్సిటీ డీన్ ఆఫ్ స్టూడెంట్ ఫాకల్టీ ఉదయ్ కుమార్, డాక్టర్ డి.మాధురి, డాక్టర్.కళ్యాణి, డాక్టర్. విశ్వేశ్వర్, డాక్టర్. కవిత యాదాద్రి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్. జానయ్య, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రమణారెడ్డి, పోచంపల్లి పశు వైద్యులు డా. అశోక్ బాబు, డాక్టర్.శ్రీనివాస్, డాక్టర్.రఘు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రమణారెడ్డి, కిషోర్ జిల్లా పశు వైద్యులు డాక్టర్ రామచంద్ర రెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ పృథ్వి, డాక్టర్ శ్రీకాంత్, పోచంపల్లి వ్యవసాయ అధికారి శైలజ ు పాల్గొన్నారు.

# జాగృతి గీతం.... వందేమాతరం

## ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్



**మునగాల అక్టోబర్ 7 ప్రజా జ్యోతి):%**

–%మునగాల మండల కేంద్రంలో విద్యార్థులతో భారత జాతీయ గేయమైన వందేమాతరం, ను రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మునగాల మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై విద్యార్థులచే జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ మేరకు పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో వందేమాతరం గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి సామాన్యులను సమరయోధులుగా మార్చిందన్నారు. ఈ గేయాన్ని బంకించంద్ర చటర్జీ నవంబర్ 7న 1875లో వ్రాశారని అన్నారు. ఈ గేయం అహింసాయుత భారత స్వాతంత్రోద్యమంలో రణ నినాదంగా ఉపయోగపడిందన్నారు. వందేమాతర గేయ ఆలాపన కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అన్ని గ్రామాలలోని గ్రామపంచాయతీలలో ఆయా పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో రమేష్ దీని దయాల్, ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపీఓ నరేష్, ఏపీఓ శైలజ, మోడల్ స్కూల్ , కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయి బృందం, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.

**నడిగూడెం, నవంబర్ 7, ప్రజా జ్యోతి**

గత మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన గ్రామ పంచాయతీ కార్మికుడు మెలుగూరి నరసింహారావు కుటుంబాని తోటి కార్మికులు ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం నడిగూడెం మండలంలోని రత్నవరం గ్రామంలో మృతుని నివాసం వద్ద మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్మికుల ద్వారా సేకరించిన 23 వేల రూపాయలను పంచాయతీ కార్మికులతో కలిసి సిఐటియు నడిగూడెం మండల కన్వీనర్ మల్లెల వెంకన్న మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ నరసింహారావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని



ఆయన కోరారు. అదే విధంగా రత్నవరం గ్రామానికి చెందిన మరొక గ్రామ పంచాయతీ కార్మికుడు పాముల నాగరాజు తండ్రి పాముల వెంకన్న గత రెండు రోజుల క్రితం మరణించగా గుర్తుని చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్మికులంతా ఐక్యంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు షేక్ సుభాని, కార్మికులు చెమట నాగరాజు, చాపల వెంకన్న, అల్లి వీరస్వామి, చిలకల కమలాకర్, రాజుల వెంకట్రామయ్య, మొలుగురు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వాలీబాల్ సెలక్షన్స్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 07(ప్రజాజ్యోతి)**

:ఈ నెల 9న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ వాలీబాల్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి ప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తెలంగాణ సీనియర్ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ కొరకు ఈ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 9న ఉదయం 9 గంటలకు జనన ధ్రువీకరణ పత్రంతో సెలక్షన్స్ కు హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు సెల్ నెంబర్ 9494444870, సంయుక్త కార్యదర్శి మన్నెం సీతారాంరెడ్డి సెల్ నెంబర్ 9393044274 సంప్రదించవచ్చని తెలిపారు.



# దుబ్బ రూప పార్థివదేహానికి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**నల్లగొండ నవంబర్ 7 (ప్రజా జ్యోతి)**

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ సతీమణి దుబ్బ రూప బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం ఉదయం హైదరాబాదులోనూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందగా సాయంత్రం నల్గొండలోని దేవరకొండ రోడ్ లో ఆమె స్వగృహానికి పార్థివ దేహాన్ని తీసుకువచ్చారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య తదితరులు దుబ్బ రూప పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# సామిల్ అండ్ టింబర్ డిపో అసోసియేషన్ పట్టణ అధ్యక్షులుగా పర్వతం సైదాచారి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 07(ప్రజాజ్యోతి):సూర్యాపేట పట్టణ సామిల్ అండ్ టింబర్ డిపో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆ సంఘ జిల్లా అధ్యక్షులు తౌడొజు సలేంద్రా చారి అధ్యక్షతన జరిగిన సూర్యాపేట పట్టణ సామిల్ అండ్ టింబర్ డిపో అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షులుగా పర్వతం సైదాచారి, ప్రధాన కార్యదర్శిగా కల్లూరి మురళీకృష్ణ, కోశాధికారిగా బహురోజు ఉపేంద్రాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి అనిల్ , గుడిపాటి కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమల్లు నరసింహచారి,జిల్లా ఉపాధ్యక్షులు కటకం ఉప్పలయ్య, తౌడొజు ఉపేంద్రా చారి, పర్వతం నాగచారి ,ముత్యాల వెంకటచారి ,తుంగతుర్తి ఉపేంద్రాచారి,తౌడొజు రవీంద్రాచారి, శ్రీరామోజు శ్రీనివాసచారి,జంపాల సందీప్ ,బింగి రాజు,తుంగతుర్తి శ్రీనివాస చారి,రామబ్రహ్మం చారి,జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌పై ఆకస్మిక తనిఖీ

## సిబ్బంది పనితీరును పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**కొండమల్లేపల్లి, నవంబర్ 7(ప్రజజ్యోతి):**

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిసరాలు, రికార్డులు, కేసుల దర్యాప్తు వంటి అంశాలను



రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్‌అప్, యస్‌హెచ్‌ఓ గది, సిబ్బందికి కేటాయించిన పరికరాలను ఎస్పీ పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసుల దర్యాప్తులో అలసత్వం ఉండకూడదని తెలిపారు. కేసులను సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు ఖచ్చితంగా వచ్చేలా



ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ పోలీస్ అధికారులు ప్రతిరోజూ గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకం అవుతూ నేర





నియంత్రణపై దృష్టి పెట్టాలి అన్నారు. ప్రజా ఫిర్యాదులపై ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. స్టేషన్

ప్రయత్నించాలని సూచించారు. అలాగే బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీలో ఉన్న సిబ్బంది 100 డయల్ కాల్స్‌కు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలన్నారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లపై నిత్యం నిఘా పెట్టాలని అన్నారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని ఎస్పీ సూచించారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టాలని, సైబర్ క్రైమ్, డయల్ 100 వినియోగంపై విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడియస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, సీఐ నవీన్ కుమార్, ఎస్‌ఐ రమేష్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాంగ్ రూట్ లో వచ్చి ట్రాక్టర్ ను ఢీ కొట్టిన లారీ .. ఒకరికి తీవ్రగాయాలు

మిర్యాలగూడ, నవంబర్ 07,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండల అవంతిపురం వద్ద  మిర్యాలగూడ మండల అవంతిపురం వద్ద శు క్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ధాన్యంలోడుతో వస్తున్న ట్రాక్టర్ లారీ బలంగా ఢీకొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడిన సంఘటన జరిగింది. రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల కు చెందిన పో రెడ్డి అప్పిరెడ్డి తన సొంత ట్రాక్టర్ లో వరి ధాన్యం లోడ్ చేసుకొని మిర్యాలగూడలో రైస్ మిల్లు లో విక్రయించేందుకు వస్తుండగా అవంతిపురం మార్కెట్ యార్డు సమీపంలో రాంగ్ రూట్లో అతివేగంగా వస్తున్న లారీ ట్రాక్టర్ ను బలంగా ఢీకొట్టడంతో ట్రాక్టర్ ఇంజన్ రెండు ముక్కలు కావడం తోపాటు, ట్రాలి తిరగ పడటం తో ధాన్యం రోడ్డు పాలైయ్యింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న అప్పిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుని ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ శ్రీరాములపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.



# కొనసాగుతున్న జోనల్ స్థాయి క్రీడలు





**నడిగూడెం, నవంబర్ 7,ప్రజా జ్యోతి**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ లో భాగంగా క్రీడలు కొనసాగుతున్నాయి. సూర్యాపేట, నల్లగొండ జిల్లాల నుండి 9 పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, కోకో, పరుగుపందెం, లాంగ్ జంప్ తదితర క్రీడలు పోటాపోటీగా జరిగాయి. నడిగూడెం, మఠంపల్లి, నకిరేకల్, డిండి, కొండమల్లేపల్లి, సూర్యాపేట, నిడమనూరు, జీవి గూడెం, కట్టంగూర్ విద్యార్థుల మధ్య పోటాపోటీగా పోటీ జరిగింది. ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పోటీలను నిర్వహించారు. డి సి ఓ, సిహెచ్ .పద్మ క్రీడలను పరిశీలించారు. విద్యార్థులు క్రీడలను నైపుణ్యాలను ప్రదర్శించడం పట్ల అభినందించారు. పలు క్రీడల్లో విజయాలను సాధించిన వారిని అభినందిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, పలు పాఠశాలల ప్రిన్సిపాల్  పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయ సంక్షేమ పథకాలపై అస్సాం అధికారుల బృందం అధ్యయనం

వలిగొండ నవంబర్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి)

తెలంగాణలో  అమలౌతున్న వ్యవసాయ సంక్షేమ పథకాలు, ధాన్యం కొనుగోళ్లపై అస్సాం రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఉదయ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో అధికారుల బృందం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో స్థానిక వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్లపై శుక్రవారం అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లను పరిశీలించడంతోపాటు ధాన్యం ఆరబెట్టే యంత్రంలో ధాన్యం ధాన్యం ఆరబెడుతున్న ప్రక్రియను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం రైతు వేదికలో ధాన్యం కొనుగోళ్లతోపాటు వ్యవసాయశాఖలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను స్థానిక వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లైయ్ అధికారి హరికృష్ణ, డీఎస్‌ఓ రోజారాణి,  భువనగిరి ఏడిఏ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయశాఖ అధికారి అంజనీదేవి, ఏ ఈ ఓలు  బాలమణి, శృతి తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతరం గీతాలాపనతో దేశభక్తి చాటిన విద్యార్థులు.. జాతీయ గేయానికి 150 ఏళ్లు



నాంపల్లి, నవంబర్, 07 (ప్రజా జ్యోతి):

1875 వ సంవత్సరంలో బంకించంద్ర చటర్జీ రాసిన ఆనంద్ మట్ గ్రంథంలోని వందేమాతరం గీతం నేటితో 150 ఏళ్లు పూర్తి కాబడినవి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశానుసారం శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గాంధీజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, మోడల్ స్కూల్, కేజీబీవీ, నందు వందేమాతరం గీతాలాపనతో దేశభక్తిని విద్యార్థులు ఘనంగా చాటారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వందేమాతరం దేశ ఐక్యత, అఖండతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, కేజీబీవీ ప్రత్యేక అధికారి అరుణ, గాంధీజీ హైస్కూల్ డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ సామల వెంకటేశం మరియు వివిధ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు తూతూ మంత్రంగా దాడులు

ఏకపక్షంగా విజిలెన్స్ అధికారుల దాడులు

అక్రమ కనెక్షన్ చేసి పట్టుబడ్డ వారిలో కొందరిపైనే కేసులు

విద్యుత్ విజిలెన్స్ అధికారులను వివరణ అడగగా పొంతలేని సమాధానాలు

అధికారులకు ఇవ్వాలని డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు నిజమేనా ..?

అనంతగిరి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):

అనంతగిరి మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకొని గుట్టపై మైనింగ్ చేస్తున్న వారిపై జిల్లా విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. అక్రమ విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేసిన వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ కొందరిని వదిలేసినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ ఖజానా గండి కొడుతూ అక్రమ విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేసిన వారికి అంతర్గతంగా విద్యుత్ అధికారులే ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం . తూతూ ?మంత్రంగా దాడులు చేస్తూ అధికారుల్లు ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి అక్రమ విద్యుత్ కనెక్షన్లకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అక్రమ కనెక్షన్లపై అధికారుల చేసిన దాడుల్లో దొరికిన వారిలో కొందరిపై కేసు నమోదు చేయకుండా వదిలేయడంపై పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. ఏకపక్షంగా అధికారులు వ్యవహరించడం తీరు పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులను చరవాణి సహాయంతో కేసు నమోదు విషయమై వివరణ అడగగా పొంతన లేని సమాధానాలు చెప్పడం విషయాన్ని గోప్యంగా ఉంచమని విద్యుత్ అధికారులు తెలుపడం గమనార్హం.

# నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

కేశరాజుపల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ

దుప్పలపల్లి వద్ద ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లు ను తనిఖీ

నల్గొండ నవంబర్ 07 (ప్రజా జ్యోతి ప్రతినిధి):






ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం ఆయన తిప్పర్తి మండలం కేశరాజు పల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. 17% తేమతో, తాలు, తరుగు లాంటివి లేకుండా నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయవద్దని, వర్షం వచ్చినట్లయితే ధాన్యం తడిసిపోయేందుకు అవకాశం ఉంటుందని, అందువల్ల ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన ఇదే మండలం అవిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లు ను తనిఖీ చేసి మిల్లులో ఖరీఫ్ ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ పరిశీలించారు. ఎలాంటి జాప్యం లేకుండా మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని, ఇందుకుగాను అవసరమైన హమాలీలు, స్థలాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, తరుగు, తాలు పేరిట, తూకం పేరిట రైతులను ఇబ్బంది పెట్టవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం లో కోత



విధించవద్దని చెప్పారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా



పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, తదితరులు ఉన్నారు.

# వందేమాతరం గేయానికి 150 సంవత్సరాల వేడుక

నల్లగొండ నవంబర్ 7 (ప్రజా జ్యోతి)

12 వ బెటాలియన్ అన్నేపర్తి లో కె వీరయ్య ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమాండెంట్ నర్సింగ్ వెంకన్న వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బెటాలియన్ లో ప్రత్యేక వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. భారతదేశానికి బంకిమ్‌చంద్ర ఛట్టోపాధ్యాయ్ 1875, నవంబరు 7 న 'వందేమాతరం నవలా ప్రక్రియను పరిచయం చేసిన వారిగా చెప్పుకుంటాము. భారతీయులు ఐక్యంగా, దేశ స్ఫూర్తిని జరుపుకునేందుకు ఈ పాట ప్రేరణనిచ్చింది. దేశభక్తి అనేది మాటలకు అతీతమైన భావోద్వేగం అయితే, అమూర్త భావనకు స్పష్టమైన స్వర రూపాన్ని ఇచ్చే పాట వందేమాతరం భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వాతంత్ర్య సమరయోధుల ర్యాలీ నినాదంగా, మాతృభూమి పట్ల ప్రేమ, భక్తికి చిహ్నంగా విదేశీ శక్తికి వ్యతిరేకంగా ప్రతిఘటన నినాదంగా మారింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, ఆర్ ఎస్ ఐలు,బెటాలియన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది .



# ఐక్యత అఖండతకు ప్రతికగా వందేమాతరం





## దేశ సాధనకై ఉద్యమకారులకు మనో ధైర్యాన్ని కల్పించిన గేయం

### ప్రాజెక్ట్ సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జునరావు

### వందేమాతరం జాతీయ గేయానికి 150 ఏళ్లు

**నాగార్జునసాగర్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి)**

స్వాతంత్ర్య పోరాటంలోవందే మాతరం జాతీయ గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి,సామాన్యులను సమరయోధులుగా పోరాడటానికి స్ఫూర్తినిచ్చినగేయం వందే మాతరం గేయం అని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జున రావు అన్నారు, శుక్రవారం భారతదేశ జాతీయ గీతం వందేమాతరం ను రచించి 2025 నవంబర్ 7 నాటికి 150 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఈ నేపథ్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఎస్ ఈ మల్లికార్జునరావు అధ్యక్షతన ఈఈ సీతారాం,ప్రాజెక్ట్ స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఆర్ఐ శ్రీనివాసరావు,ఎస్సై రఘుబాబు,డిఈలు,సిబ్బందితో కలిసి వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కార్యాలయంలో అత్యంత వైభవంగా వేడుకలను నిర్వహించారు,ఈ సందర్భంగా ముందుగా జాతీయ గీతాన్ని ఆలపించారు, వందేమాతరం గీతాలాపన దేశభక్తిని చాటుకున్నారు,అనంతరం ప్రాజెక్ట్ ఎస్ ఈ మల్లికార్జునరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలోవందే మాతరం జాతీయ గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి,సామాన్యులను సమరయోధులుగా పోరాడటానికి స్ఫూర్తినిచ్చినగేయం వందే మాతరం గేయం అని అన్నారు,వందే మాతరం దేశ ఐక్యత అఖండతకు ప్రతికగా నిలిచింది,దేశ సాధన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు,బాధ్యత వహించారని అన్నారు,ఈ కార్యక్రమంలో ఈఈ సీతారాం, ఏఈలు,కృష్ణయ్య,విజయ్,డిఇలు,సాగర్ ప్రాజెక్టు స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్,ఆర్ ఐ శ్రీనివాసరావు,ఎస్సై రఘుబాబు,ఏఎస్ఐలు ఎస్పీఎఫ్ సిబ్బంది,ఇరిగేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిడమనూరులో వందేమాతర గీతాలాపన

**నిడమానూరు , నవంబర్ 07(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని తహశీల్దార్, కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం ,మున్సిపుల్ కోర్టు,మోడల్ స్కూల్ లో వందే మాతర%శీ% గీతం రాసి 150 సంవత్సరాలు ఆయన సందర్భంగా శుక్రవారం ఉదయం 9.50 నిమిషాలకు విద్యార్థులు , ఉపాద్యాయులు అందరూ కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగ పాఠశాల ప్రిన్సిపల్ నిర్మల వందేమాతరం గేయాని రాసిన బంకించంద్ర చటర్జీ గురించి , ఆ గేయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెయ్యి గుర్తుకే మీ అమూల్యమైన ఓటు

### ఇంటింటి వెళ్లి ప్రచారం చేసిన నాయకులు




**రామన్నపేట నవంబర్ 7( ప్రజా జ్యోతి)**

మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తు పై వేసిజూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ కి ఓటేసి గెలిపించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశాల మేరకు 95వ బూతు లో ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారంలో రామన్నపేట పట్టణకాంగ్రెస్అధ్యక్షులుమొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు బొడ్డ సాలయ్య,గోదాసు శ్రీమన్నరాయణ ,కోటా సుధాకర్ ,మొహమ్మద్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ లోడ్ తో వెళ్తున్న డీసీఎం బోల్తా

గరిడేపల్లి,నవంబర్ 07(ప్రజా జ్యోతి):
అతి వేగంతో వెళ్తున్న పామాయిల్ లోడ్ ఫల్టీ కొట్టిన సంఘటన శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామ శివారులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన షేక్ అస్గర్ (40) హాలియా నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ సమీపంలోని అంపాపురం పామాయిల్ ఫ్యాక్టరీకి పామాయిల్ పంట లోడ్ ను డీసీఎం లో తరలిస్తుండగా అప్పన్నపేట గ్రామ శివారులో పల్టీ కొట్టింది. ఇటీవల పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తప్పించే క్రమంలో ఆ వాహనం అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో



డ్రైవర్ అస్గర్ కు తలకు స్వల్ప గాయాలు కాగా 108 లో హుజూర్నగర్ లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## జిల్లాపోలీస్ కార్యక్రమంలో వందేమాతరం గీతాలాపన

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

నల్లగొండ టౌన్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి)
వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి వందేమాతర గీతాలాపనను ఆలపించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. భారతదేశానికి



బంకిమ్‌చంద్ర ఛట్టోపాధ్యాయ్ 1875, నవంబరు 7 న భారతీయులు ఐక్యంగా, దేశ స్ఫూర్తిని వందేమాతరం జరుపుకునేందుకు ఈ పాట ప్రేరణనిచ్చింది. దేశభక్తి అనేది మాటలకు అతీతమైన భావోద్వేగం అయితే, అమూర్త భావనకు స్పష్టమైన స్వర రూపాన్ని ఇచ్చే ఈ పాట వందేమాతరం భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వాతంత్ర్య సమరయోధుల ర్యాలీ నినాదంగా, మాతృభూమి పట్ల ప్రేమ, భక్తికి చిహ్నంగా విదేశీ శక్తికి వ్యతిరేకంగా ప్రతిఘటన నినాదంగా మారింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, డి ఎస్పి,శివరాం రెడ్డి, సి ఐ లు ఆర్ఐలు, ఆర్ ఎస్ ఐలు, ఎస్సై లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన

**చండూరు నవంబర్ 7(ప్రజా జ్యోతి)**



వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చండూరు తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతర గీతాలాపన జరిగింది. కార్యాలయంలో అధికారులు సిబ్బంది కలిసి వందేమాతర గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ తహసిల్దార్ చంద్రశేఖర్, బంకిం చంద్ర చట్టర్జి స్ఫూర్తిని వివరించారు. దేశభక్తిని చాటుతూ జరిగిన కార్యక్రమంలో మురళి కృష్ణ, ప్రసన్న,శ్రీజన్,పాల్గొన్నారు అదేవిధంగా చండూరు మున్సిపల్ ఆఫీస్ లో ఎల్ మల్లేశం ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో,ఆర్డిఓ ఆఫీసులో, తదిత ప్రభుత్వ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

### దాడి చేసిన నిందితులను అరెస్ట్

చండూరు నవంబర్ 7 (ప్రజా జ్యోతి)
చండూరు పోలీస్ స్టేషన్ పరిదిలో తేదీ 04.11.2025 రోజున రాత్రి ఇద్దరు కానిస్టేబుల్ లు గస్తీ తిరుగుతుండగా అర్ధ రాత్రి సమయంలో భవానీ ఫంక్షన్ హాల్ ప్రక్కన మద్యం బాటిల్ లతో ఉన్న 1.కారింగు క్రాంతి కుమార్ తండ్రి యాదయ్య, 2. మహమ్మద్ సాజిద్ బాబా తండ్రి అహ్మెద్, 3. మహమ్మద్ నాసర్ పాషా తండ్రి గౌస్ మియా అను ముగ్గురు వ్యక్తులను చూసి విధి నిర్వహణలో ఉన్న పోలీస్ వారు వారిని అక్కడి నుండి వెళ్లిపోవాలి అని సూచించగా సదరు వ్యక్తులు పోలీస్ వారిపై దురుసుగా ప్రవర్తించి, దుర్భాశలాడుతూ దాడి చేశారు,

